07-09-2020 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ - పాత భక్తులైన మీకు భక్తి ఫలాన్ని ఇచ్చేందుకు తండ్రి వచ్చారు, భక్తికి ఫలము జ్ఞానము, జ్ఞానము ద్వారానే మీకు సద్గతి లభిస్తుంది "

ప్రశ్న :- కొంతమంది పిల్లలు నడుస్తూ నడుస్తూ తమ అదృష్టాన్ని తామే షూట్ చేసుకుంటారు (కాల్చేసుకుంటారు), ఎలా?

జవాబు :- తండ్రికి చెందినవారిగా అయి సేవ చేయకుంటే స్వయం పై, ఇతరుల పై దయ చూపకపోతే, వారు తమ అదృష్టాన్ని తామే షూట్ చేసుకుంటారు అనగా పదభ్రష్టులైపోతారు. బాగా చదువుకొని యోగంలో ఉంటే మంచి పదవి లభిస్తుంది. సేవాధారులైన పిల్లలకు సేవ చేయాలనే ఆసక్తి చాలా ఎక్కువగా ఉండాలి.



ధారణ కొరకు ముఖ్య సారము:

1. ఈ అమూల్యమైన జీవితంలో చదివించే టీచర్‌ను చాలా చాలా గౌరవించాలి. చదువులో చాలా మంచి చురుకుగా ఉండి సేవలో నిమగ్నమవ్వాలి. మీ పై మీరే దయ చూపుకోవాలి.
2. మిమ్ములను మీరు సంస్కరించుకునేందుకు పవిత్ర దృష్టి గలవారిగా అవ్వండి. మీ నడవడికలు సంస్కరించుకోవాలి. మనుష్యులను దేవతలుగా చేసే సేవ చేయాలి.

వరదానము :- “ సంకల్పాలు మరియు మాటల విస్తారాన్ని సారములోకి తీసుకొచ్చే అంతర్ముఖీ భవ ”

వ్యర్థ సంకల్పాల విస్తారాన్ని సర్దుకొని సార రూపంలో స్థితమవ్వాలి. నోటి ద్వారా వెలువడు వ్యర్థ మాటలను సర్దుకొని సమర్థము అనగా సార రూపంలోకి తీసుకు రావడమే అంతర్ముఖత. ఇటువంటి అంతర్ముఖి పిల్లలే సైలెన్స్ శక్తి ద్వారా భ్రమించే ఆత్మలకు స్థిరమైన స్థానాన్ని చూపించగలరు. ఈ సైలెన్స్ శక్తి అనేక ఆత్మిక వైభవాలను చూపిస్తుంది. సైలెన్స్ శక్తి ద్వారా ప్రతి ఆత్మ మనసులోని శబ్దము ఎవరో సన్ముఖంలో చాలా సమీపంగా మాట్లాడుతున్నట్లు వినిపిస్తుంది.



స్లోగన్ :- “ స్వభావం, సంస్కారం, సంబంధం, సంపర్కంలో లైట్‌గా ఉండడం అనగా ఫరిస్తాగా అవ్వడం. ”

-: ఓంశాంతి :-